పరిణామాలు
ఊహించకుండా
ప్రేమలో పడిన
ఆ అమ్మాయికి
కలిగిన అనుభవం!

# కన్నీటిబొట్లు

## న్యాయపతి కమలారాంజీ కథ

ప్రతీ ఒక్కరి హృదయాన్నీ కదిలించివేసే పిడుగులాంటి వార్త అది!!

"పూజ ఆత్మహత్య చేసుకుంది!?"

"ఎందుకు? ఎలా?" అన్న వివరాలడిగి సానుభూతి చూపడానికని చుట్టుపక్కల ఇళ్లల్లోని వారంతా అక్కడికి ఆత్రుతగా చేరేరు.

వాళ్ల మధ్య గుసగుసలు బయలుదేరేయి.

"ఆ అమ్మాయి అసలు అతన్ని ప్రేమించనేలేదట. వాళ్ల పక్కింటి కుర్రాణ్ణి ప్రేమించిందట!"

"అయితే ఒక పెద్ద కథలే!" ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్లు చేస్తున్నారు.

కథ!!

ప్రతీ ఆడపిల్ల జీవితంలోని కథలాగే... అయితే కొంచెం భిన్నంగా... ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోలేదు! పెళ్లి చేసుకున్న వ్యక్తి ఆమె ప్రేమించినవాడు కాదు! ఏ బంధువుల అబ్బాయికో ఇచ్చి పెద్దలు నిశ్చయించి చేసిన పెళ్లా అంటే అదీ కాదు! అందం, ఆకర్షణీయమైన శరీరం, వయసు వేడివల్ల వచ్చే తొందరపాటు, ఆ తర్వాత కొంచెం పిరికితనం, ఎక్కువ భయం, ఎవర్నీ ఎదిరించలేని అశక్తత... ఇవన్నీ కలిపి సృష్టికర్త తయారుచేసిన అపురూపమైన రూపమే పూజ!

ఆమె జీవిత అధ్యాయంలోని కొన్ని పేజీలు వెనక్కి తిప్పితే...

చల్లని వెన్నెల ప్రకృతినంతా పరచుకుంటున్న సమయం అది!



ఆ ఇంటి డాబామీద గాజు గోళాల్లోని క్రోటన్స్ మొక్కలు సుతారంగా కదులుతూ తమ వయ్యారాల్ని వలకబోస్తున్నట్టుగా వూగిసలాడుతున్నాయి. అప్పుడప్పుడు ఆకాశవీధిలోని అందాల చందమామ నీలిమబ్బులతో దోబూచులాడుతున్నాడు. చల్లని పిల్లగాలులు వీస్తున్నాయి. అంత చక్కటి, చల్లటి వాతావరణంలోకూడా పూజ, జగపతులకి

చిరు చెమటల్లు పట్టేస్తున్నాయి! ఇద్దరూ ఒకరి నిట్టూర్పులింకొకరికి సోకినంత దగ్గరగా ఒకర్నొకరు పెనవేసుకుని మైమరచి, మధురమైన మరో లోకంలో అడుగుపెట్టబోతున్నట్టుగా వున్నారు. ఏదో తెలియని ఆరాటం, ఉద్వేగం అలుముకున్న వారిద్దరిమీద ఆ పిల్ల తెమ్మెరలు తమ ప్రభావాన్ని చూపలేకపోతున్నాయి! పూజ చేతి వేళ్లని సుతారంగా స్పృశిస్తూ రహస్యం చెబుతున్నట్లుగా అన్నాడు జగపతి.

"పూజా! నాకు భయంగా వుంది!"

"అదేమిటి జగ్గూ! భయం అన్నది నాకుండాలిగాని నీకేమిటి?" జగపతి ముఖాన్ని తనవైపుకి తిప్పుకుంటూ అంది పూజ.

"అదికాదు పూజా! మన ప్రేమ ఫలిస్తుందంటావా? మన విషయం మీ అమ్మకి తెలిస్తే..."

"మన పెళ్లికి ఒప్పుకోదు. అంతే" నవ్వింది నాగమల్లిలా.

నీకంతా వేళాకోళంగా వుంది. పోనీ మీ అమ్మని సమయంచూసి నువ్వే అడక్కూడదూ!"

"అలాగేలే!"

మెట్లమీద అడుగుల చప్పుడు వినగానే ఇద్దరూ భయపడి ఒక్క ఉదుటున లేచేరు. జగపతి వాళ్ల రెండు డాబాలకి మధ్యనున్న పిట్టగోడలాంటిది సునాయాసంగా దాటి అటువైపుకి వెళ్లిపోయాడు.

సావిత్రి మెట్లన్నీ ఎక్కి వచ్చేసరికి ఏదో పుస్తకం చదువుకుంటున్న పూజ కనపడింది.

"పూజా! ఎంత వీధిలైటు కాంతి పడుతుంటే మాత్రం ఇక్కడ ఒక్కర్తివీ కూర్చుని చదవడం ఏమిటి? క్రిందన అంత జాగా వుందికదా..."

"అదికాదమ్మా! చల్లటి గాలి వీస్తుంటేనూ..."

"సరే... సరే... పద. ట్యూషన్ మాస్టారు వచ్చేరు."

ఇద్దరూ కిందకి దిగేసరికి ట్యూషన్ మాస్టారు రాజారావు సోఫాలో కూర్చుని ఆంధ్రభూమిలోని పేజీలు తిరగేస్తున్నాడు. రాజారావు ఎం.ఎస్‌సి ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు. ఉద్యోగం దొరికేదాకా ఊరికే వుండడం ఎందుకని ట్యూషన్స్ చెప్తున్నాడు. తెల్లగా, సన్నగా పొడుగ్గా వుంటాడుగాని అందగాడని చెప్పలేం ఆ ఎత్తుపళ్లవల్ల!

సావిత్రి లోపలికి వెళ్లి కాఫీ కప్పులు తెచ్చి టీపాయ్‌మీద పెడ్తూ అంది.

"పూజా! అలా వేమ విజయ వాళ్లింటికి వెళ్లవస్తాను. మాస్టారు వెళ్లిపోయాక నువ్వు అక్కడికి రా!"

"అలాగేలే" అంది పూజ.

వాళ్లింటికి రెండిళ్ల అవతలే సుజాతా వాళ్లిల్లు.

"పన్లు అయిపోయేయా?" అడిగింది సావిత్రి వస్తూనే.

"ఆడవాళ్ల పనికి ఆది — మధ్య అంతం అంటూ వుండవండీ. ఓపిక వుండి చెయ్యాలేగాని అలా పుట్టుకు వస్తూనే వుంటాయి సముద్రంలోని కెరటాల్లాగా. కూర్చోండి. ఏమిటి విశేషాలు? పూజ ఏం చేస్తున్నది? మాస్టారు వచ్చేరా?" ఎప్పుడూ మాస్టారు రాగానే వచ్చేయడం ఆవిడకి

అలవాటన్న సంగతి సుజాతకి తెల్సు.

"ఈ మధ్య మా దగ్గర వాళ్లింట్లో పెళ్లికి వెళ్లామండీ నేనూ, మా పూజానూ. పూజ కెంపురంగు చీర కట్టుకుని, మేచింగ్ జాకెట్టు వేసుకుంది. మెడలో ముత్యాల హారం, చెవులకి ముత్యాల దుద్దులు! పెళ్లివారింట్లో అందరి చూపులూ మా పూజమీదే అనుకోండి! ఆ పెళ్లికొడుక్కూడా పెళ్లికూతురివైపు చూడ్డం మానేసి మా పూజవైపే చూస్తున్నాడు! "ఆ అమ్మాయి ఎవరో చాలా అందంగా వుంది. ఎవరమ్మాయి?" అని వచ్చే అడిగేరు కొందరు!"

"ఆ అమ్మాయి మీ అమ్మాయా? పెళ్లెప్పుడు చేస్తారు? మా అక్కగారబ్బాయి ఫారిన్‌లో పెద్ద ఇంజనీరు! మా అక్క చక్కటి కోడలుకోసం చూస్తున్నది. మీ అమ్మాయినిస్తారా?" అని ఒకావిడ అడిగింది


"ఇంకా ఏదీ? బి.ఎ చదువుతున్నది. చిన్నపిల్ల! అప్పుడే తొందరేమిటి?" అనేశామ" పెద్దగా నవ్వుతూ చెప్తోంది.

ఆవిడకి కబుర్లు కావాలి. ఎవరింటికో ఒకరింటికెళ్లి కబుర్లు చెప్పి రాకపోతే ఆవిడకి నిద్రపట్టదు. అందులో ఆవిడ చెప్పే గొప్ప కబుర్లు, ఆర్గ్యూ చెయ్యకుండా వినేవాళ్లుంటే ఆవిడ మరీ రెచ్చిపోతుంది!

"కాలేజీకి వెళ్లిన దగ్గర్నుంచీ వచ్చిందాకా అందరి కళ్లూ మా పూజమీదే. క్లాసులో కూర్చుంటే కుర్ర లెక్చరరు ఒకడు పాఠం చెప్తున్నంతసేపూ రెప్పవెయ్యకుండా దీనివైపే చూస్తుంటాడట...." అలా చెప్పుకుపోతూనే వుంది సావిత్రి.

ఆవిడ ధోరణి తనకి అలవాటేనన్నట్టుగా, ఆవిడ చెప్తున్నవి వింటూనే లోపలికి వెళ్లి కాఫీ కలిపి రెండు కప్పుల్లో పోసి తీసుకువచ్చి ఆవిడకొక కప్పు ఇచ్చి తనో కప్పు తీసుకుంది

"కాఫీ తీసుకోండి. చల్లారిపోతుంది"



అంది సుజాత కాఫీ సిప్‌చేస్తూ.

కాఫీ తాగేసి కప్పు టీపాయ్‌మీద పెట్టేక సావిత్రి కళ్లూ — చేతులూ తమాషాగా తిప్పుకుంటూ అంది.

"మా పూజకి నేను సంబంధాలు చూడవల్సిన బాధ తప్పిందండీ. మా పూజ చక్కటిది కదా. అందుకని వాళ్లంతట వాళ్లే వాళ్ళబ్బాయికి మా పూజని చేసుకుంటామని పోటీలు పడి వచ్చి అడుగుతున్నారు! నాకు దాని పెళ్లిగురించి సమస్యలేదు. కాని... ఒక్కటే... మాలో కట్నాలు ఎక్కువ... అయినా ఫర్వాలేదులెండి. మా పూజ చక్కటిదికదా... కట్నం తగ్గిస్తారు..." చక్కటిది అన్న పదం వత్తి పలుకుతూ అంది సావిత్రి.

నేతి బీరకాయలో నెయ్యి ఎంతుంటుందో సావిత్రి మాటల్లో నిజంకూడా అంతే వుంటుంది! పూజ చక్కటిదే. కాదనలేదు. కానీ ప్రతివాళ్లు వచ్చి చేసుకుంటాం అని అడగడం అన్నది స్వంత కల్పితం! ఇదంతా సుజాతకి బాగా తెలుసు.

సుజాత నవ్వింది. సుజాత నిండుకుండలాంటిది! భర్త పెద్ద ఆఫీసరు! ఒక్క కొడుకూ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ఒక్కర్తే కూతురు. పూజ తోటిదేగాని ఎం.ఎ చదువుతోంది. విజయ చక్కగా వుంటుంది. ఎంతో అణకువగా వుంటుంది. సుజాత తన పిల్లల్ని మంచి కట్టుబాట్లలో పెంచింది.

పెళ్లికి ముందు ఆడ—మగ స్నేహాలు ఆవిడకి అంతగా నచ్చవు.

"మేం చాలా ఫ్రీగా వున్నాం. ఈ రోజుల్లో అలా ఫ్రీగా వుండడం ఫాషన్" అంటూ కొంతమంది ముందు విచ్చలవిడిగా తిరిగి తర్వాత చాలా విచారిస్తారు. అలాంటి వేదు సంఘటనల్ని ఎన్నో వింది, చూసింది. అందుకే తన పిల్లలకి తల్లిగా కాక ఒక స్నేహితురాలిగా వుంటూ తన మనసులోని భయాల్ని చెప్పి "సమాజం అంటే ఇది!, మనం ఇలా వుండాలి!" అంటూ ప్రత్యేకంగా చెప్తుంది. వాళ్లుకూడా అర్ధం చేసుకుంటారు.

"మీరు అదృష్టవంతులు! అందరికీ ఆ అదృష్టం వరిస్తుందా!" నవ్వుతూ అన్న సుజాత మాటలకి సావిత్రి ముఖం వెయ్యి వాట్టుల బల్బులా వెలిగిపోయింది. సావిత్రిని కొంచెం పొగిడితే చాలు పొంగిపోతుంది!

"తన కూతురంత అందమైన అమ్మాయి ఈ రాష్ట్రంలోనే లేదు." అన్నట్టుంటాయామె మాటలు.

సావిత్రికి పదిహేను సంవత్సరాల వయస్సులోనే పెళ్లయింది. ఆమె భర్త గోపాలరావు సకల గుణాభిరాముడు! అతనికి లేని అలవాట్లు అంటూ లేవు! దానికి తోడు మంచి భోజన ప్రియుడు. బాగా తాగి, తిని, పొట్ట, ఒళ్లు పెంచేసి తగిన వ్యాయామం లేక దున్నపోతులా తయారయ్యాడు. స్వంత ఇల్లంటూ లేదు. పెళ్లయిన చాలా కాలానికి ఎలాగో ఒక కూతురు పుట్టింది! పది సంవత్సరాల క్రిందట ఒకరోజు సివియర్ హార్ట్ అటాక్ వచ్చి గోపాలరావు పోయాడు. భర్తపోయాక్కూడా సావిత్రి చక్కగా ముఖానికింత పౌడరు రాసుకుని, కాటుక పెట్టుకుని, తిరుమార్లం బొట్టు పెట్టుకుంటుంది.

సాయంత్రం ఐదయ్యేసరికి అరుగుమీద కూర్చుని వచ్చేపోయేవాళ్లని పలకరిస్తుంది. దగ్గర బంధువులు కాటుక, బొట్టుని ఆక్షేపించినా, కాటుక పెట్టుకోకపోతే కళ్లకి దురదలని, తిరుచూర్ణం దేవుడి బొట్టు, తప్పులేదని చెప్తుంది. ఈ రోజుల్లో బొట్టు—కాటుక పెట్టుకోవడం పెద్ద తప్పుకాదు. కాని తన కబుర్లు వినడానికి అరుగుమీద శ్రోతలు దొరక్కపోతే ఎవరింటికో ఒకరింటికి వెళ్లిపోయి వాళ్లు మంచి పన్లో వున్నాకూడా వాళ్ల టైంని వేస్టు చేస్తుంది! అలాంటి వాళ్లని చూస్తే సుజాతకి జాలి, చిరాకు రెండూనూ! "తన గురించి ఇతరులు ఏమనుకుంటారు?" అన్న ఆలోచన ప్రతివారికీ వుండాలి! కాస్తంత ఇంగిత జ్ఞానం వుంటే అలా ప్రవర్తించరుకదా!...

"ఈ మధ్య ఒకరోజు ఏమయిందో తెలుసండీ? మావారి ఫ్రెండొకడు వచ్చి 'సెకండ్ షో సినిమాకెళ్దాం వస్తారా సావిత్రీ' అని అడిగాడు! మావారి ఫ్రెండ్ అని వూరుకున్నాను. లేకపోతేనా... వెధవ చూడండి! వాడికెంత ధైర్యమో... నన్ను తనతో సినిమాకి రమ్మన్నాడు... అందులోనూ సెకండ్‌షో! తన పెళ్లాంతో వెళ్లచ్చుకదా. పాపం ఆవిడ పగలు చూస్తే రాత్రి కల్లోకొస్తుంది. అంత అనాకారిలెండి. అతనికి పెళ్లాం అంటే అస్సలిష్టం లేదట!" ఇలాంటి విషయాలు పనిగట్టుకుని అందరిళ్లకి వెళ్లి చెప్పి మరీ వస్తుంది సావిత్రి. సావిత్రి మాటలకి నవ్వాలో, కోపం తెచ్చుకోవాలో తెలీక అయోమయంలో పడి వూరుకుంది సుజాత.

"భర్తపోయిన ఆడది పెద్దగా పరిచయం లేని పరాయి మగాడితో సెకండ్‌షో సినిమాకి వెళ్లకూడదు" అన్న విషయమైనా ఆమె బుర్రకి తట్టనందుకు సంతోషించింది సుజాత. అలా [illegible]రించుకుని ప్రతిరోజూ అరుగుమీద కూర్చుంటే ఎవరైనా ఎప్పుడి

## దారి

ఎనిమిదవ హెన్రీ సైనికులను [illegible] ఇద్దరు మతబోధకులను పిలిపించాడు.

"మతాన్ని బోధించి మీరు [illegible] రెచ్చగొడుతున్నారు. మీ ఇద్దర్నీ నేను వేస్ట్‌మినిస్టర్ వంతె[illegible] అంటూ కోపంగా అన్నాడు.

"మేము స్వర్గానికి వెళ్లాలను[illegible]న్నాం! మేము అక్కడకు నదిద్వారావెళ్లినా, భూమిద్వారా [illegible]పడం" అన్నారు మతబోధకులు.

అది విని తెల్లబోయి హెన్రీ [illegible]చిపుచ్చాడు.

- కొడిమెల



కైనా రమ్మని పిల్చినా పిలుస్తారు! అది 'తప్పు' అని తెల్సినా సావిత్రికి, వయసులో వున్న ట్యూషన్ మాస్టారుని, ఈడొచ్చిన ఆడపిల్లని ఇంట్లో వదిలేసి ఇలా ఇంటింటికి వెళ్లి కబుర్లు చెప్పుకుంటూ కూర్చోవడం తప్పు అని తెలీదా?'' అనుకుంది.

సలహా ఎంతో అమూల్యమైనది. ఉచిత సలహాలివ్వడం అంత మంచిది కాదని ఊరుకుంది సుజాత.

''నే వెళ్తానండీ. మాస్టారు వెళ్లిపోయి వుంటారు. పూజని రమ్మన్నాను. ఎందుచేత రాలేదో?'' అంటూ లేచిందామె. ఆమెని గుమ్మందాకా సాగనంపి లోపలికి వచ్చింది సుజాత.

చాలా సేపు కాలింగ్ బెల్ మోగిన తర్వాత గాని తలుపులు తెరుచుకోలేదు!

''తలుపు తియ్యడానికింత సేపా? ఏం చేస్తున్నావే లోపల?''

''అబ్బే... ఏం లేదమ్మా... లోపల పడుకున్నాను... అంతే'' తడబడుతూ అంది!

''ఈ టైంలో పడుకుంటే ఇహ రాత్రేం నిద్ర పడ్తుంది? అయినా ఇది పడుకోవాల్సిన టైమా? అంత మొద్దునిద్రపోతే ఎలాగే?'' అంది లోపలికి వెళ్తూ సావిత్రి.

అంతేకాని, మాస్టారు వెళ్లిపోయాక, అంతసేపూ పూజ జగపతి బిగి కౌగిట్లో, గాఢపరిష్వంగంలో పరవశించి పోతోందని, అందుకే ఆమె జుత్తు చెదిరిపోయిందని, చీర నలిగిపోయిందని కొంచెంకూడా అనుమానం రాలేదు ఆవిడకి!

ఒకరోజు సుజాత, విజయ మ్యాట్నీ సినిమాకి వెళ్లారు. డిమ్‌లైట్ల వెలుతురులో తమ ముందు సీట్లలో కూర్చున్న ఇద్దరు వ్యక్తుల్ని చూపించింది విజయ, మాట్లాడొద్దని తల్లికి సైగచేస్తూ.

వాళ్లిద్దర్నీ చూసి సుజాత గతుక్కుమంది. సినిమా అయిపోయి ఇంటికెళ్లేదాకా తల్లీ, కూతుళ్లిద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. ఇంటికెళ్లాక సుజాత అంది.

''పూజ పక్కన వున్నవాడు... వాళ్ల పక్కింటి అబ్బాయి జగపతి కదూ!''

''అవును. వాడే!''

''అదేమిటి? వాళ్లిద్దరూ సినిమాకి... అలాగ... సావిత్రికి తెలిస్తే ఏమవుతుంది? ఇంతకీ వాడేం చేస్తున్నాడు?''

''ఏదో ఆఫీసులో ప్యూన్ పని చేస్తున్నాడు. అయినా మనకెందుకు అవన్నీ. నువ్వేం ఆవిడతో చెప్పకు. ఊరుకో''

''ఎలా వూరుకోమంటావే? ఈ వ్యవహారం ఇంకా ముందుకు సాగిందంటే!...''

''సాగితే సాగనీ... పూజ ఆ కుర్రాడ్ని ప్రేమిస్తోంది'' చీర మార్చుకుని నైటీ వేసుకుంటూ అంది విజయ.

తెల్లబోయింది సుజాత.

''నీకెవరు చెప్పారే?''

''తనే చెప్పింది ఒకసారి! అలాంటివి మనం పట్టించుకోకూడదు. చూసీ చూడనట్టు వూరుకోవాలి! మనకెందుకు చెప్పు ఒకళ్ల గొడవలు!''

''సావిత్రికి అంతగా [illegible]. తన కూతురు ఇలాంటి పని చేస్తున్నదని తెల్సిం

దంటే గుండెపగిలి ఛస్తుంది!'' బాధగా అంది సుజాత.

''పూజకిదేం కొత్త కాదమ్మా! కాలేజికి వెళ్తున్నాని చెప్పి క్లాసులెగ్గొట్టి ఎన్నోసార్లు మ్యాట్నీలకెళ్లింది జగపతితో. అదే చెప్పింది నాకు''

''మరి... ఇన్నాళ్లా... నువ్వెందుకు చెప్పలేదు నాకు?''

''అదో పెద్దవిషయం అనిపించలేదు. అంతే''

పూజ పెళ్లిగురించి ఎన్నో అందమైన ఊహలు సావిత్రిలో వున్నాయి. ఇదంతా తెలిస్తే భరించగలదా? రెండు నిమిషాలు మౌనంగా వున్నాక అంది సుజాత —

''విజయా! పెళ్లికాకుండా ఇలా మగాడితో తిరగడం మంచిదంటావా? పెళ్లయ్యాక తాళికట్టిన మొగుడితో ఇష్టం వచ్చినట్టు తిరగొచ్చు. ఆ మూడు ముళ్లు పడిపోయేక 'భర్త' అన్న ఆ మగాడివే ప్రేమించవచ్చుకదా. భర్తనే ప్రియుడిగా, స్నేహితుడిగా భావించవచ్చు. అప్పుడు ఎవరూ ఏమీ అనరు. కాని 'పెళ్లి' అన్న లైసెన్సు లేకుండా 'ప్రేమ' పేరు చెప్పి అబ్బాయిల ఆకర్షణలో పడి... సమాజాన్ని లెక్కచెయ్యకుండా తిరిగి నా పట్టించుకోకుండా ఊరుకోవడానికి... ఇంకా మన సమాజం... సంప్రదాయం... అంత ఎత్తుకి ఎదగలేదు విజయా!''

''నాకు తెల్సు. కాని అసలు వాళ్లకి లేని ఆవేదన... నీకెందుకమ్మా? అయినా వాళ్లిద్దరూ ప్రేమించుకుంటున్నారు! పెళ్లిచేసుకుంటారేమో? ఎవరికి తెల్సు?''

''పెళ్లా... నిజంగా పెళ్లి అన్నది చేసుకున్నా ఎలా పోషిస్తాడే దాన్ని?! సావిత్రి, గొప్పలు చెప్పుకుని బ్రతుకుతున్నది. కాని పెద్దగా వున్న సంసారంకాదు. వాళ్లిద్దరూ ప్రేమించుకుంటున్నారన్నావు. ప్రేమ అంటే ఏమిటే! వయసులో వున్నది ఆకర్షణేకాని ప్రేమకాదు. ప్రేమ ఒక అనుభూతి!

## పద్మనాభం ట్రాజెడీ



ఒకప్పటి హాస్యనటుడు పద్మనాభం చాలా గొప్ప పేరున్న హాస్యనటుడు. అభినయంలో, వాచికంలో, అమాయకత్వంలో డైలాగ్స్ డెలివరీలో ఆయనకు ఆయనే సాటి. అలాంటి పద్మనాభం, నటుడుగాక, నిర్మాతగా దర్శకుడుగా మారి చాలా ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఇటీవల కనీనప్పుడు ''అప్పట్లో నాకున్న అనుభవంతో 'శ్రీరామకథ' అనే చిత్రానికి దర్శకత్వం-తొలిసారిగా చేపట్టాను. ఎంతో బాగా తీశాను అనుకున్నాను. చాలామంది మెచ్చుకున్నారు. కాని ఆ చిత్రం ఫ్లాప్ అయిది. అందుకే ఇప్పటికీ అంటున్నాను. దర్శకత్వం చేయడం అంటే మాటలుకాదు'' అని, దానికెంతో అనుభవం, పరిజ్ఞానం వుండాలి'' అంటారు పద్మనాభం.

సుబ్బారావు

అనుభూతి ఆకలి తీర్చలేదు. ముందు ఆకర్షణలో పడి ఒకరికొకరు దగ్గరవడం, ఆ తర్వాత పెద్దవాళ్ళు వద్దన్నకొద్దీ ఏదో తెలీని మొండితనం, పంతం పెరిగి తమ ప్రేమని గెలిపించడానికి తాము ఓడిపోకుండా వుండడానికి పెద్దలనెదిరించి, నానా తంటాలు పడి పెళ్లి చేసుకోవడం! ఎన్నాళ్ళు నిలుస్తుంది ఆ ప్రేమ?! ఆకలి కడుపులో రాజ్యమేలుతూ వుంటే, దరిద్రం అవమానాల్ని ఎదుర్కొంటూ వుంటే, ముందున్న ఆకర్షణ తగ్గి, ఇద్దరి మధ్యా అభిప్రాయ బేధాలు వచ్చి ఒకర్నొకరు నిందించుకుంటూ... కల్సి బ్రతకలేక... కలిసి చావడమో లేక విడివిడిగా చావడమో... లేక విడిపోవడమో... అంతే! అందరూ అలా అవుతున్నారనను. ఆర్థిక సమస్య వున్న పెళ్లిళ్లు చాలామటుకు ఇలాగే అంతం అవుతున్నాయి!''

''అబ్బ! ఊరుకో అమ్మా! ప్రేమ అన్నది ఒక తెలియని పజిల్‌లాంటిది! దానిమీద ఎవరి అభిప్రాయాలు వాళ్ళకి బాగుంటాయి. మధ్యన నువ్వెందుకు... అంత ఉద్రేకపడతావు?'' ఆఖరికి విసుక్కుంది విజయ.

ఆరోజు రాజారావు చాలా ఉత్సాహంగా వున్నాడు. చేతిలో స్వీట్సు ప్యాకెట్టు వుంది. ఇంట్లో అడుగు పెడ్తూనే ''పూజా! పూజా'' అని గట్టిగా పిల్చాడు. ముందు సావిత్రి వచ్చింది.

''ఏమిటి బాబూ! ఇవాళ చాలా సంతోషంగా కనిపిస్తున్నావు?''

''అవునండీ. నాకు బ్యాంకులో ప్రొబేషన్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది. ఇదుగో స్వీట్స్ తీసుకోండి. పూజ ఏది?'' ఆ ఆనందాన్ని ఆమెతో పంచుకోవాలనే ఉబలాటం అతనిలో ఎక్కువగా వుంది.

''చాలా సంతోషం. కూర్చో. పూజ స్నానం చేస్తున్నది. వస్తుంది'' అంది ప్యాకెట్టు అందుకుంటూ. పూజ స్నానం చేసి డ్రస్సయి గదిలోకి అడుగుపెట్టగానే ఆమె వంటిమీదనుంచి సింథాల్ సబ్బు పరిమళం గదంతా వ్యాపించింది. మస్టర్డ్ కలర్ పల్చని ప్లెయిన్ చీరలోంచి ఆమె ఎత్తుపల్లాలు స్పష్టంగా కనిపిస్తూ అతనికి కనువిందు చేస్తున్నాయి. ఆ ప్లెయిన్ చీరకి ఆమె వేసుకున్న చిన్న చిన్న పువ్వులున్న బ్లాక్ బ్లవుజ్ బాగా నప్పింది. మెడలో ముత్యాల హారం! పూజా అప్పుడే వికసించిన లేత గులాబిలా చాలా ఆకర్షణీయంగా కనిపించింది రాజారావు కళ్లకు! చూపు తిప్పుకోలేకపోయాడు రెండు నిమిషాలు! చూపు తిప్పితే ఆ దృశ్యం చెదిరిపోతుందేమోనన్న అనూహ్యమైన భావన ఆ కళ్లల్లో తొంగిచూస్తోంది. పూజని రోజూ చూస్తున్నాడు. పాఠం చెప్తున్నంతసేపూ అదేపనిగా చూస్తున్నాడు. ఆ అమ్మాయి నోట్సు రాస్తున్నంతసేపూ తదేకంగా చూస్తున్నాడు. ఆమె ముగ్ధ మనోహరమైన రూపం అతని గుండెలో గుడి కట్టుకుని కూర్చుంది. ఆమెని గుండె-గుడిలో ప్రతిష్ఠించుకుని ప్రతిరోజూ పూజిస్తున్నాడు. అర్చన చేస్తున్నాడు. కాని ''పూజా! నాకు నువ్వు కావాలి!'' అని చెప్పే ధైర్యం ఇన్నాళ్లూ అతని నిరుద్యోగం అతనికివ్వలేదు. ఇప్పుడు ఉద్యోగస్తుడయ్యాడు. మం

చి ఉద్యోగం. మంచి పొజిషన్. మంచి జీతం! తను కోరిన అమ్మాయిని పొందడానికి ఇంతకంటె ఏం కావాలి ఏ మగాడికైనా!

పూజకి మాత్రం ఎవరున్నారు ఒక్క తల్లితప్ప. తనని కాదనరని నమ్మకం! కాని... కాని... రాజారావు మనసులో... ఎక్కడో ముల్లు గుచ్చుకున్నట్టుగా... చిన్న సందేహం పట్టి పీడిస్తోంది! అది... తను తను... షెడ్యూల్డ్ కేస్ట్‌వాడు! వాళ్ళు బ్రాహ్మణులు! పూజని తనకిచ్చి చేస్తారా? అదొక్కటే అతని భయం!

కాని... కాని... రాజారావులో ఏదో తెలీని మొండి ధైర్యం ప్రవేశించింది.

ఒక్క చిన్న అబద్ధం ఆడితే?!

"అవును. తను పూజని పొందాలంటే అలాగే చెయ్యాలి" ఒక నిర్ణయానికొచ్చేసరికి మనసెంతో తేలిక పడినట్టనిపించింది.

"పూజా! నాకు బ్యాంకు ఆఫీసరు ఉద్యోగం వచ్చింది"

"కంగ్రాట్యులేషన్స్ మాస్టారూ!" అందంగా నవ్వింది పూజ.

"థాంక్యూ పూజా!"


"అయితే మాస్టారూ! మరి రేపట్నించి ట్యూషన్‌కి రారా మీరు?" అమాయకంగా అడుగుతున్న పూజని చూస్తుంటే ముద్దొచ్చింది రాజారావుకి.

"ఎందుకురాను? సాయంత్రంకదా ట్యూషన్. తప్పకుండా వస్తాను"

"ఇంకా చెప్పవల్సింది చెప్పి ఒప్పించవల్సింది చాలావుంది" మనసులో అనుకున్నాడు.

"తను ఎలాగైనా విజయం సాధించాలి. ఏం... చేసైనా సరే!" దృఢనిశ్చయం చేసుకుని లేచేడు.

ఒకరోజు సావిత్రికి రెండు ఉత్తరాలు వచ్చాయి. ఒకటి వాళ్ళన్నయ్య దగ్గర్నుంచి, ఇంకొకటి వాళ్ళ పెద్దక్క దగ్గర్నుంచి.



"ప్రియమైన చెల్లెలికి మీ అన్నయ్య దీవించి వ్రాయునది... ఇక్కడ పూజకోసం ఒక మంచి సంబంధం చూసేము. మన శాఖవాళ్లే. మంచి సంప్రదాయం. కుర్రాడు బుద్ధిమంతుడు. బి.ఎ., బి.ఇడి మాస్టరు. కట్నం పాతిక వేలిస్తే చాలట. మరేవీ అక్కర్లేదట. నేను అడగ్గానే ఒప్పేసుకున్నారు. పిల్లనికూడా చూడక్కర్లేదన్నారు! మన పూజని వాళ్ళ ఏదో పెళ్లిలో చూశారట! నువ్వు, పూజ వెంటనే బయలుదేరివస్తే మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చు. ఉత్తరం అందిన వెంటనే మీరిద్దరూ ఆలస్యం చేయకుండా బయల్దేరి రండి"

రెండో ఉత్తరం విప్పింది.

"ప్రియమైన చెల్లెలికి,

ఇక్కడ మేము కులాసాగా వున్నాం. అక్కడ మీరిద్దరూ క్షేమమని తలుస్తాను. మన పూజకి ఇక్కడో మంచి సంబంధం చూశాము. అబ్బాయి మన నియోగులే. స్టేట్ బ్యాంకులో క్లర్కు పనిచేస్తున్నాడు. పూజకి ఈడు జోడుగా వుంటాడు. లక్ష, రెండు లక్షలు ఇస్తామని వస్తున్నార్ట చాలామంది. కాని పిల్ల బాగుంటే కట్నం తగ్గిస్తార్ట. ఏభై వేలకి ఒప్పుకోవచ్చు. మన పూజ చక్కటిది. వాళ్ళ పూజని చూస్తే తప్పకుండా చేసుకుంటారు. మనది చాలా పరువుగల కుటుంబం. కులం, సంప్రదాయం చూసి పెళ్లిచేయాలి! డబ్బు లేకపోయినా పరువుకి ప్రాధాన్యతనిచ్చే వంశం మనది! వేరే శాఖవాళ్లల్లో చాలామంది దొరుకుతారు. కాని శాఖాంతర వివాహాలు చేసుకుంటే మన బంధువులే మనల్ని ఆక్షేపిస్తారు! ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే పూజ తనకిప్పట్నుంచి పెళ్లేమిటని మొండికేసినా నువ్వు మందలించి, నచ్చజెప్పి దాన్ని తీసుకురా. మన కంటికి మన పిల్లలు ఎప్పుడూ చిన్న పిల్లల్లాగే కనిపిస్తారు. పూజకి అప్పుడే ఇరవై నిండిపోయాయి తెలుసా. ఎప్పుడు బయలు దేరేది వెంటనే వ్రాయి"

రెండు ఉత్తరాలు కూతురికి చూపించింది సావిత్రి.

పూజకి గుండెలో గునపం దిగినట్టు అయింది.

"అమ్మా! మావయ్యకి, దొడ్డమ్మకి మరేం పనిలేదు. వాళ్ళు అలా వ్రాస్తూనే వుంటారు. నేనెక్కడికీరాను. నన్ను బలవంతపెట్టకు" ముందే నిష్కర్షగా చెప్పేసింది.

సావిత్రి ఎన్నివిధాలుగా నచ్చజెప్పినా వినిపించుకోలేదు. గట్టిగా కోప్పడితే ఏడుస్తుంది. అది ఏడిస్తే తను భరించలేదు.

ఇంతలో రాజారావు వచ్చాడు. అతని చేతిలో పువ్వుల ప్యాకెట్టు వుంది. అది విప్పి ప్లేటులో పువ్వులు సర్ది వుంచి ఆ పువ్వుల మధ్య వెయ్యి రూపాయలు పెట్టి సావిత్రి చేతికిస్తూ "సమయానికి మీరు నాకు సహాయం చేసినందుకు చాలా థాంక్సండీ. మీ డబ్బు మీకు పువ్వుల్లో పెట్టి ఇస్తానన్నాను కదా. ఇదుగో" అంటూ తల కాస్త ముందుకు వంచి తమాషాగా నవ్వాడు. అతని వినయ విధేయతలకి సావిత్రి చాలా మురిసిపోయింది!

"పూజ అలా వుందేమిటి?" పూజ ముభావంగా వుండడం చూసి అడిగేడు.

వచ్చిన ఉత్తరాల గురించి చెప్పింది

సావిత్రి.

"మాలో కట్నాలు ఎక్కువ బాబూ! అంతంత కట్నాలిచ్చి పెళ్లి చేయడం అంటే మాటలా!"

పూజని చేసుకుందుకు కట్నం అడుగుతున్నారా? ఎవరండీ అంత బుద్ధిలేనివాళ్లు? అసలు పూజనే కట్నం! పూజ వూ అంటే చాలు ఆమెని చేసుకోవడానికి ఎవరైనా ముందుకు వచ్చి తీర్తారు!" పూజని క్రీగంట చూస్తూ అన్నాడు.

సావిత్రికి ఆ మాటలు బాగా వచ్చాయి. ఆ సమయంలో రాజారావుకూడా బాగా వచ్చాడు. అతని ఆఫీసరు ఉద్యోగం వచ్చింది. ఏదో ఆలోచన ఫ్లాష్‌లా వెలిగింది ఆమె మస్తిష్కంలో.

"బాబూ! మీ అమ్మ—నాన్నగారు వాళ్లు ఎక్కడున్నారు? నాన్నగారు ఏం చేస్తుంటారు? అన్నదమ్ములు ఎంతమంది?" ప్రశ్నల వర్షం కురిపించసాగింది సావిత్రి.

ఒక్క క్షణం మాట్లాడలేదు రాజారావు.

"ఎవరూ లేరండి. మా మేనత్త ఒకావిడ నన్ను పెంచి పెద్దచేసింది. నేను ఒంటరివాడ్ని!"

"మీరు బ్రాహ్మణులేనా?" అడగవల్సిన ప్రశ్న అడగనే అడిగింది సావిత్రి.

పిడుగులాంటి ప్రశ్న!

అయినా తొణకలేదు. బెణకలేదు.

మొండి ధైర్యం తెచ్చుకుంటూ అన్నాడు "అవునండీ"

"హమ్మయ్య" ఏదో పెద్ద సమస్య తీరిపోయినట్టుగా ముఖం పెట్టింది సావిత్రి. రాజారావు ఇంకొంచెం ధైర్యం చేస్తూ అన్నాడు మెల్లగా.

"మీకు... అభ్యంతరం లేకపోతే... పూజని నేను చేసుకుంటానండీ"

వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టయింది సావిత్రికి.

## హోంవర్క్

మానసికవైద్యంలో పేరుపొందిన ఒకవైద్యునివద్దకు ఓ స్త్రీ వెళ్లింది. తన బాధల్ని గురించి, భయాల్ని గురించి ఆయనకు చెప్పింది.

"రాత్రి మీకు ఎటువంటి కల వచ్చింది?" అని వైద్యుడు అడిగాడు.

"నాకసలు కలలేరావు" అందామె.

"నేను మీకు సహాయం చెయ్యలేను. మీరు హోంవర్క్ చేయడంలేదు. అది చెయ్యనప్పుడు పాఠాలు ఎవరు చెప్పగలరు?" అన్నాడు వైద్యుడు.

- కొడిమెల



కాని పూజ ముఖం వాడిపోయింది. ఆమె ముఖం వాడిపోవడం రాజారావు దృష్టిని దాటిపోలేదు. పూజ విసురుగా అక్కడ్నించి వెళ్లిపోయింది.

"నేను పూజని అడిగి ఏ సంగతీ చెప్తాను బాబూ!" అంది సావిత్రి సంతోషంగా.

"మాస్టార్ని చేసుకోవడం వాకిష్టంలేదు"

"ఏం? ఎందుకిష్టంలేదు. చక్కగా కాణీ కట్నం లేకుండా బ్యాంకు ఆఫీసరు భర్త అవుతున్నాడంటే ఎగిరి గంతులెయ్యాల్సింది పోయి అవేం మాటలే!"

వాళ్ల అన్నయ్య, పెద్దక్క చూసిన సంబంధాలైతే బోలెడు కట్నాలివ్వుకోవాలి. నిజానికి అంత డబ్బు తన దగ్గర లేదు. ఇంట్లోనూ, బ్యాంకులోనూ అంతా కలిపి పట్టుమని పాతిక వేలుకూడా లేవు! ఆ సంగతి వాళ్లెవ్వరికీ తెలీదు. రాజారావుకిచ్చి చేస్తే పయిసా ఖర్చుండదు. మంచి అల్లుడు దొరికేడన్న తృప్తి తనకి వుంటుంది. ఆలోచిస్తున్నకొద్దీ మనసు దూదిపింజెలా తేలిపోసాగింది.

ఈమధ్య రాజారావు వచ్చినప్పుడల్లా సావిత్రితో చనువుగా మాట్లాడడం, స్వీట్లు తేవడం చేస్తున్నాడు.

"ఆంటీ! మీరు చాలా అందంగా వుంటారు! మీకు ఇంత పెద్దకూతురున్నదంటే ఎవరూ నమ్మరు!" అంటూ పొగిడేస్తున్నాడు. ఒక మగాడు పొగిడితే, వాడు ఏ వయసు వాడైనా సరే, తన వయసు కూడా మర్చిపోయి అద్దంముందుకెళ్లి పయిట సర్దే సుకుని తన ముఖాన్ని అన్ని ఏంగిల్స్‌లోంచి చూసుకుంటుంది ఆడది! తనకి తెలీకుండానే ఆ పొగిడినవాడిమీద చెప్పలేనంత ఇష్టాన్ని పెంచుకుంటుంది!

ఒకరోజు సాయంత్రం ఫస్ట్‌షో సినిమాకి ఎదురింటావిడతోకల్సి బయలుదేరింది సావిత్రి. సుజాత వాళ్ల ఇల్లు దాటుతుంటే సావిత్రిని చూసి సుజాత ఇవతలకి వచ్చింది. సావిత్రి అంది.

"ఏవండీ ఆవిడొచ్చింది" సినిమాకి వెళ్తున్నామండీ. చాలా బాగుందట!"

"పూజ రావడంలేదా మీతో?"

"దానికి తలనొప్పిట. రానంది"

"ఈడొచ్చిన ఆడపిల్లని ఒక్కర్తినీ ఇంట్లో వదిలేసి ఇలా తిరుగుతుందేమిటి ఈవిడ? మనం పిల్లలకి ముందు అలాంటి అవకాశాలు ఇవ్వడం ఎందుకు? తర్వాత బాధపడ్డం ఎందుకు? అసలు తప్పు పెద్దవాళ్లల్లోనే వుంది!" అనుకుని నిట్టూర్చింది సుజాత!

అటు తల్లిని వెళ్లనిచ్చి గబగబా డాబా ఎక్కేసింది పూజ. పూజ సంకేతం అందుకుని జగపతికూడా చేరేడు అక్కడికి.

గువ్వల జంటలా ఆ ప్రేమజంట గాలికూడా చొరబడనంత దగ్గరగా... ఒకరిలో ఒకరు కరిగిపోతున్నంత చేరువగా కూర్చుని భాషకందని భావాలతో ఉక్కిరిబిక్కిరి అయిపోతూ వయసు వేడిలో కరిగిపోతూ మైమరచి వున్నవేళ... హఠాత్తుగా ఫ్లాష్ వెలిగింది.

ఇద్దరూ గతుక్కుమన్నారు!

పూజ భయపడి మెట్టూ చూసింది!

ఎవరూ లేరు?! మెట్లమీద అడుగుల చప్పుడు!

ఎవరో గబగబా రెండేసి మెట్లు ఒక్కసారే దిగుతూ...

"ఎవరూ?!" సమాధానం రాలేదు!

జగపతి ధ్యాసలో పడి వీధితలుపు వెయ్యడం మర్చిపోయింది!

ఎవరో వచ్చారు! వెళ్లారు... ఎవరు? ఫోటో తీసేరు! ఎవరై వుంటారు?! ఆ రాత్రి పూజకి భయంలో రకరకాల ఆలోచనల్లో అస్సలు నిద్రపట్టలేదు!

ఎప్పట్లాగే రాజారావు ట్యూషన్ చెప్పడానికి వచ్చాడు.

"పూజా! నువ్వు లేనిదే నేను బ్రతకలేను. నువ్వు నన్ను చేసుకోకపోతే నేను చచ్చిపోతాను. నాకు నువ్వుకావాలి పూజా!" ధైర్యంగా ఆమె చేతులు పట్టుకున్నాడు.

"మాస్టారూ!" ఆమె గుండె గొంతులోకి వచ్చినట్టయింది!

నిజం చెప్పెయడం మంచిదనిపించింది!

"మాస్టారూ! నేను మా పక్కింటి అబ్బాయిని ప్రేమిస్తున్నాను" తడబడుతూ అంది పూజ.

ఒక్క నిమిషం తదేకంగా ఆమె కళ్లల్లోకి చూసి —

"నాకు తెలుసు పూజా! ఆరోజు, పెళ్లి విషయం ఎత్తినప్పుడు, నువ్వు ముభావంగా వున్నప్పుడే పసిగట్టాను. ఇలాంటి విషయాలు తెలుసుకోవడానికి ఎక్కువ తెలివితేటలు అక్కర్లేదు" గంభీరంగా అంటూ ఒక కవరు జేబులోంచి తీసి ఇచ్చేడు.

"ఇది చూడు..."

కవరువిప్పి చూసిన పూజకి హఠాత్తుగా తను అగాధంలోకి జారిపోతున్నట్టు, కాళ్లకింద నేల కూలిపోతున్నట్టుగా అనిపించింది. వెన్నులోంచి వణుకు పుట్టుకొచ్చింది. ఊపిరి

## నాయుడుగారి మాట



"మనం అంతే తెలుగు వాళ్ళు నిర్మించే చిత్రాలలోని పాటల రికార్డింగ్‌గానీ, రీరికార్డింగ్‌గాని మద్రాసులో గాకుండా హైదరాబాద్‌లోనే జరుపుకోవాలంటే మంచి మ్యూజిషియన్స్ సంగీత నిపుణులు రావాలి. సంగీత దర్శకుడికి సహకరించే సంగీత పరిజ్ఞానంగల, సినిమా అనుభవంగల నిపుణులు కావాలి. ఇప్పుడున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నాం. అవకాశాలు ఇస్తున్నాం. కానీ ఇంకా కావాలి" అంటున్నారు రామానాయుడు రికార్డింగ్ థియేటర్ అధినేత డి. రామానాయుడు. వాస్తవానికి ఇది నిజమే!

సుబ్బారావు

పీల్చడంకూడా కష్టమైపోయింది. ఆమె రెండుకళ్లూ శ్రావణమేఘాలయ్యాయి!

"ఈ ఫోటో మీ అమ్మకి చూపిస్తాను. అప్పుడు ఏమవుతుందో తెలుసా? ముందు నిన్ను చంపి తర్వాత మీ అమ్మ చస్తుంది. ఆఫ్టరాల్ ఒక ఆఫీసులో ప్యూన్‌గాడ్ని తనల్లుడిగా చేసుకుందుకు మీ అమ్మ ఛస్తే ఒప్పుకోదు. అంతేకాదు. ఈ ఫోటోకాపీ మీ బంధువులందరికీ ఒక్కొక్క కాపీ పంపిస్తాను. అప్పుడు మీ మీ బంధువుల్లో ఎవ్వరూ... నిన్ను చేసుకుందుకు ముందుకురారు! నీ ప్రేమాయణం పదిమందికీ తెల్సిపోతే నీ పరువూ, మీ అమ్మ పరువూ, నీ మేనమామల పరువూ ఏమైపోతుందో బాగా ఆలోచించుకో!...." మెల్లగానే అన్నా చాలా కటువుగా అన్నాడు రాజారావు. అతని మాటలు సూటిగా అవతలి వ్యక్తిని చీల్చేసేలా వున్నాయి!!

పూజ అలాంటి పరిస్థితి ఎదురవుతుందని ఊహించలేదు. ఆమె హృదయం భగ్నమంది. భయంతో కంపించిపోతూ... మెల్లగా అంది.

"అయితే... ఇప్పుడు ఏం చెయ్యమంటారు? మా అమ్మకి మాత్రం చూపించొద్దు ఇవి. మా అమ్మ... చచ్చిపోతుంది"

"నన్ను పెళ్లిచేసుకుంటానని మీ అమ్మతో చెప్పు. ఎలాంటి పరిస్థితుల్లోనూ నేను నిన్ను వదులుకోదల్చుకోలేదు. ఆఖరికి..."

"ఆఖరికి?..." పూజ బెదిరిపోతూ అడిగింది.

"ఆఖరికి... అవసరం వస్తే... జగపతి ప్రాణాలు తీసైనా సరే... నిన్ను నేను దక్కించుకుంటాను. నాకు నువ్వు కావాలి. కావాలి..." హఠాత్తుగా రాజారావు లేచి ఆమె ఊహించని విధంగా దగ్గరకు లాక్కుంటూ పెదవులమీద గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు.

పూర్తిగా భయపడిపోయింది పూజ. ఏదో సరదాగా తను, జగపతి ప్రేమించుకున్నారు!, కాని తన ప్రేమ కథకి ఇన్ని దారుణమైన మలుపులుంటాయని తను కల్లోకూడా ఊహించలేదు. తనలాంటి అమ్మాయిలు, పెద్దవాళ్లగురించి, పెళ్లిగురించి ఆలోచించకుండా 'ఏదో సరదాకి' అన్నట్టు ఎవర్నో ఒకర్ని ప్రేమించడం మొదలుపెడ్తే ఫలితాలు ఇంత దారుణంగా వుంటాయి కాబోలు!

"నాకు... నువ్వంటే పిచ్చి ప్రేమ! కాబట్టే నువ్వు ఇన్నాళ్లూ జగపతితో తిరిగినా నేను పెళ్లిచేసుకుంటాను! ఈ సంగతి తెలిస్తే ఎవడూ నిన్ను చేసుకుందుకు ముందుకురాడు! ఎప్పుడైనా ఎవరైనా అడిగినా జగపతి నీకు అన్నయ్యలాంటివాడని చెప్పు. వాడికి నువ్వు చెలికాదు. చెల్లివి. గుర్తుంచుకో. జగపతి అడిగినా అదే చెప్పు..."

ఏదో తెలిని భయం ఆమె గుండెలమీద కర్కశంగా నాట్యం చేస్తూంటే గుండెల్ని చిక్కబట్టుకోవడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ అలా చేష్టలుడిగి కూర్చుండిపోయింది పూజ.

ఆరోజు ఆదివారం.

రాజారావు పొద్దుటే వచ్చాడు. సావిత్రి ఇంట్లోనే వుంది ఎక్కడికీ వెళ్లిపోకుండా! సాధారణంగా ఇంటిపట్టున వుండదు. తన గొప్పలు, తన కూతురి గొప్పలు చెప్పడానికి

ఎవరింటికో ఒకళ్లింటికి వెళ్తానే వుంటుంది!

రాజారావుని చూసి సావిత్రి ముఖం సంతోషంతో వెలిగిపోయింది.

"రా! బాబూ! కూర్చో. పూజ పెళ్లికి ఒప్పుకుంది తెలుసా?"

రాజారావు సావిత్రికోసం మంచి జరీచీర, పూజకోసం ప్యూర్ సిల్క్ చీర తీసుకొచ్చాడు.

"ఇప్పుడెందుకు ఇవన్నీ?" అంటూనే తీసుకుంది.

రాజారావు తన మాటల్తో ఆవిడ్ని హిప్నటైజ్ చేశాడో, మగేం చేశాడో తెలీదు. కాని రాజారావు చెప్పింది వేదం! అతను ఆడిన ప్రతిమాట ఆవిడకి వీనులవిందు!

"మరో వారం రోజుల్లో మంచి ముహూర్తాలున్నాయండీ. టైము ఎక్కువ లేదు. తిరుపతిలో పెళ్లి జరిపిస్తే బాగుంటుందని నా ఉద్దేశం. ఎల్లుండే మన ప్రయాణం మీరు కాదనరనుకోండి. ఎటొచ్చీ మీ వాళ్లకి ఉత్తరాలు రాయడానిక్కూడా టైము లేదు. ఓ పని చేయండి. పెళ్లయ్యాక పూజ, నేను, మీరు కల్సి మీవాళ్లందరిళ్లకీ వెళ్లి వాళ్ల ఆశీర్వాదాలు పుచ్చుకుని వచ్చేస్తాం. ఎలా వుంది ఐడియా? పెళ్లి ఖర్చంతా నాదే సుమండీ. ఒక్క నయాపైసాకూడా మీరు ఖర్చుపెట్టడానికి వీల్లేదు. ఒక్క రూపాయికూడా మీచేత ఖర్చుపెట్టించనివ్వను. అంతే"


సావిత్రి ఉబ్బితబ్బిబ్బవుతోంది రాజారావు మాటలకి. ఆమెలో ఆలోచించే శక్తి పూర్తిగా లోపించింది. ఆవిడ కళ్లకి అంతటా ...

"పొగడ్తలు... కానుకలు... ఆఫీసరు ఉద్యోగం... డబ్బు, హోదా...

కాణీ కట్నం లేకుండా అల్లుడు రావడం. ..

ఇవన్నీ సినిమా రీళ్లలాగా కనిపిస్తున్నాయి!

కూతురి మనసులోకి తొంగిచూసేటం



త గ్రహింపు శక్తి ఆమెకి లేదు.

ఫలితం — సావిత్రి దగ్గర బంధువులెవ్వరూ రాకుండానే తిరుపతిలో పూజ, రాజారావుల పెళ్లి జరిగిపోయింది!

సావిత్రి మాట ఎలా వున్నా 'పూజ'ని తల్చుకుంటుంటే సుజాతకి దుఃఖం ఆగడం లేదు. పెళ్లయి ఇంకా ఆర్నెల్లు అవకుండానే ఎంత అఘాయిత్యానికి పాల్పడింది!

అసలు సావిత్రిననాలి! ఇందులో సావిత్రి తప్పు ఎంతైనా వుంది!! విజయ తను విన్నది, తనకి తెల్సినది చెప్పుకుపోతోంది.

"ఈరోజుల్లో ప్రేమించడం, పెళ్లిచేసుకోవడం పెద్ద వింత విషయమేమీ కాదమ్మా! ఇంటర్‌కాస్ట్ మేరేజ్ చేసుకోవడంకూడా వింతేమి కాదు. కాని పూజకి... ఇష్టంలేని ఇంటర్‌కాస్ట్ మ్యారేజ్ ఇది! తమాషాగా వుందికదూ!

రాజారావు మేకవన్నె పులిట! బ్రాహ్మణ్ణని చెప్పి మోసం చేసేట్ట! జగపతి, పూజలవి రకరకాల భంగిమల్లో ఫోటోలు తీసి, అవి రోజూ పూజకి చూపించి శూలాల్లాంటి మాటలతో ఆమె మనసుని చిత్రహింసలకి గురిచేసేట్ట! పూజ పెళ్లి విషయం సావిత్రి పుట్టింటివాళ్లకి తెల్సి, వాళ్లందరూ వచ్చి పూజని బాగా తిట్టిపోసి "ఈ జన్మలో నువ్వు మా గుమ్మం తొక్కద్దు. మేం ఎవ్వరం మీ గుమ్మం తొక్కం" అని వాళ్ల మధ్యనున్న బంధుత్వాన్నికూడా తెంపేసుకుని వెళ్లిపోయేర్ట! దీనికితోడు రాజారావు కొత్తలో కొన్నిరోజులు మంచిగా వున్నట్టు నటించినా, తర్వాత జగపతిని ప్రేమించిన నేరానికి ప్రతిరోజూ పూజని శారీరకంగా, మానసికంగా చాలా హింసించేవాడట! పూజ నెలతప్పడానికి కారకుడు జగపతేనని తెల్సి జగపతిని చంపేస్తానని వెళ్లేట్ట. పూజకి బలవంతంగా అబార్షన్ చేయించేట్ట. ఈ అవమానాలు, బాధలు... అన్నీ భరించలేక.. . పాపం పూజ... ఆత్మహత్య చేసుకుందట! "

"అయ్యో! ఎంత పనిచేసింది!" కళ్లంట నీళ్లు తిరిగేయి సుజాతకి! పూజలాంటివాళ్లు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా రెండు వెచ్చటి కన్నీటి బొట్లు రాల్చడం మినహా ఏం చెయ్యగలరు ఎవరైనా?!!